క్లుప్తంగా

జీఎం కార్యాలయ భవనం పరిశీలన


పరిశీలిస్తున్న దయానంద్, అధికారులు

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లిలో నిర్మాణంలో ఉన్న సింగరేణి జీఎం కార్యాలయ భవనం కిష్టారంలోని సింగరేణి ఆఫీసర్స్ క్వార్టర్స్ నిర్మాణ పనులను సింగరేణి అధికారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదివారం పరిశీలించారు. జీవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ పీఓలు ప్రహ్లాద్, నర్సింహారావు, నాయకులు నర్సింహారావు, అప్పారావు, క్రాంతి, మురళీ, కోటి, నరేంద్ర, రఫీ, నగేష్, రామచంద్రరావు, చెన్నారావు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల: మండలంలోని చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ డి.అబ్రహం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ కనీస విద్యార్హతగా ఉండి 18 నుండి 44 ఏళ్ల లోపు వయసు ఉండి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మాజీ సైనికులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఆయా పోస్టుకు 7 వ తరగతి కనీస విద్యార్హతగా ఉండాలని దరఖాస్తుదారులు చిన్నమునగాల ప్రాంతానికి చెందిన వారై ఉండాలని, ఈ నెల 26న ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థికసాయం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన బచ్చా కార్తిక్ ఇటీవల విద్యుత్ షాక్‌కు గురికావడంతో హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆర్య వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. వంకదారు వాసు, వెంకటేశ్వరరావు, వరప్రసాద్, రాచమళ్ల రాము, నాగేంద్రరావు, రవికుమార్, నారాయణరావు, పెద్ద బసవరావు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, బాబు, సురేష్, క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ మేరకు కార్తిక్‌కు తండ్రి లేకపోవడం, పేద కుటుంబం కావడంతో చికిత్స అందించటానికి డబ్బులు సరిపోడా లేవని, దాతలు సాయం అందించాలనుకుంటే 9676184849కు నంబర్‌ను సంప్రదించాలని కుటుంబ సభ్యులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు


తల్లాడ: మండలంలోని కేశ్వాపురం-వెంకటాపురం మధ్య ఆదివారం అతివేగంగా వెళ్తున్న ఆటో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముద్దునూరుకు చెందిన బడుగుల అప్పారావు, ఆయన బంధువులైన తల్లీకుమారులు గోరంట్ల ప్రశాంతి, నిఖిల్‌చంద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్టేజీ పినపాక నుంచి ప్రశాంతి, నిఖిల్‌ను అప్పారావు తీసుకొస్తుండగా ఈ ప్రమాదం జరగడంతో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు


ప్రార్థన నిర్వహిస్తున్న ఫాదర్ జాకోబ్

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ హోలీట్రినిటీ దేవాలయంలో ఆదివారం పునీత చిన్నథెరిసమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు ఫాదర్ జాకోబు మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలోని క్యాథలిక్ విద్యార్థులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సిస్టర్లు సుమ, ప్రతిభ, మీనా, బెనెట్, యమున పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఏన్కూరు: భద్రాచలంలో జరిగే ఆదివాసీ ధర్మ యుద్ధ సభను జయప్రదం చేయడానికి చలో భద్రాచలంను జయప్రదం చేయాలని ఆదివాసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఏన్కూరులో సభకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ... లంబాడీలను ఎస్టీల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన ఆదివాసీల డిమాండ్‌ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. తక్షణమే లంబాడీలను ఎస్టీల జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నాయకులు వరస రాంబాబు, ఈసం కృష్ణయ్య, వాసం నరేష్, శ్రీకాంత్, శేఖర్, లక్ష్మణ్, స్వామి, వెంకటేశ్వర్లు, విజయ్, చంటి గురవయ్య ఉన్నారు.

పూల సంబురం షురూ..

బతుకమ్మ వేడుకలు ప్రారంభం

- మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మకు పూజలు

బతుకమ్మ వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మను పూజించారు. ఈ మేరకు మహిళలు, యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, తులసి మొక్కలు నాటి చుట్టూ బతుకమ్మలు ఉంచి పాటలు పాడుతూ సందడి చేశారు. అనంతరం దగ్గరలోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి టౌన్ : సత్తుపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


తల్లాడలో..


ఏన్కూరులో...


సత్తుపల్లిలో..


మధిర : సుందరయ్యనగర్ టీచర్స్ కాలనీలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు, చిన్నారులు


సత్తుపల్లిరూరల్: బైపాస్‌రోడ్‌లో..

అభివృద్ధి ఓర్వలేక ఆరోపణలు


బోనకల్‌లో మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు కిషోర్ కుమార్

బోనకల్/ఎర్రుపాలెం: మధిర నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను విమర్శించే నైతిక అర్హత సీపీఎం పార్టీ నాయకులకు లేదని, అభివృద్ధి చూసి ఓర్వలేక సీపీఎం నాయకులు ఆరోపణలు చేస్తున్నారని, నాయకుల ఎజెండాతో తప్ప కార్యకర్తలను పట్టించుకోని సీపీఎం కాంగ్రెస్‌ను విమర్శించటం తగదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ మేరకు బోనకల్ మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఎర్రుపాలెం మండలకేంద్రంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో పాదయాత్ర చేపట్టారని విమర్శించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరెత్తే అర్హత, నైతికత సీపీఎం నాయకులకు లేదన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలపై నిరసనలు తెలిపితే స్వాగతిస్తామని, కొత్త సమస్యలు సృష్టించాలని చూస్తూ ఉరుకోమని హెచ్చరించారు. బోనకల్‌లో నాయకులు గాలి దుర్గారావు, క్లస్టర్ ఇన్‌చార్జి యర్రంశెట్టి సుబ్బారావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, కందుల పాపారావు, మరీదు శ్రీనివాసరావు, దస్తగిరి, బోయినపల్లి సరేష్, సత్యనారాయణ, ఎర్రుపాలెంలో చావా రామకృష్ణ, శీలం ప్రతాపరెడ్డి, తల్లపురెడ్డి నాగిరెడ్డి, లక్ష్మణరావు, వెంకట్రామిరెడ్డి, ములుగ్పారు శ్రీనివాసరావు, అప్పారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, పిచ్చిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, బాణోతు శ్రీను, దేవరకొండ రాజీవ్ గాంధీ, గుడేటి బాబురావు, పుల్లారెడ్డి, జానీబాషా, రామారావు, బుర్రా నారాయణ, రవి, జనార్దన్, పిల్లి బోస్, కొండ తదితరులున్నారు.

ఆశ్రమ పాఠశాల కల్లూరులోనే కొనసాగించాలి


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్లూరు: కల్లూరులో గిరిజన పాఠశాలను కల్లూరు మండల కేంద్రంలోనే ఉంచాలని సత్తుపల్లికి తరలించొద్దని ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతిపత్రం అందజేశారు. ఆగస్టు నెలలో విద్యార్థులకు రెండు సార్లు ఫుడ్ పాయిజన్ అయ్యి ఇబ్బంది పడ్డ ఘటన ఎలాంటి విచారణ చేయకుండా కేవలం సస్పెన్షన్, బదిలీలకే పరిమితమైందన్నారు. ఐటీడీఏ పీఓ రాహుల్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌లు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సౌకర్యాలకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారని, అకస్మాత్తుగా గిరిజన ఆశ్రమ పాఠశాలను సత్తుపల్లి తరలిస్తున్నట్లు జీవో పాస్ చేయడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాలను మండల కేంద్రంలోనే ఉంచాలని కోరారు. ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గుగులోత్ కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ నందు, రవి, భూక్యా శ్రీను, వెంకట్, వంశీ, మనోజ్, భూపతి, ఉన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

వైరా: వైరా మున్సిపాలిటీ 1వ వార్డుకు చెందిన పర్సా కొండలరావు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా ఆయనకు కుమారులు లేకపోవడంతో పెద్దకూతురు త్రిష తండ్రికి తలకొరివి పెట్టి దహన సంస్కారాలు నిర్వహించింది.

మరుగుదొడ్లు నిర్మించాలి

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం గంగారం రింగ్‌సెంటర్‌లో పబ్లిక్ టాయిలెట్‌లు నిర్మించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సీపీఎం గంగారం గ్రామశాఖ ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎ.సనందరావు, వెంకటేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, కనకారావు, సత్యం, రత్తయ్య, వజీర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


హాజరైన అప్పటి విద్యార్థినులు

సత్తుపల్లి: సత్తుపల్లి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 1985–86 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం ఆదివారం జరిగింది. 40ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు చదువుకున్న కాలం నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తామన్నారు. ఎర్రబోలు పద్మజ, సుధ, స్వరూప, రాణి, బజ్జూరి పద్మ, సురేఖ పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన సమ్మె

సత్తుపల్లిటౌన్: గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో పని చేస్తున్న రోజువారీ వర్కర్ల సమ్మె ఆదివారంతో 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సీపీఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, లక్ష్మీ, సుశీల, పార్వతి, వెంకటేశ్వరరావు, సీతారత్నం, సునీత, పద్మ, జమలమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

ముదిగొండకు సెంట్రల్ వెలుగులు లేవా?


ముదిగొండ మండలకేంద్రం

ముదిగొండ: మధిర నియోజకవర్గంలో డొంకరోడ్లన్నీ, బీటీ రోడ్లుగా మారుతున్నా ముదిగొండ మండలంలో ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి అయిన గోకినేపల్లి నుంచి వెంకటాపురం, ముదిగొండ కేంద్రం, పారిశ్రామిక ప్రాంతం రహదారిని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 10 కిలోమీటర్ల వరకు ఉన్న రహదారిని డివైడర్‌తో పాటు, సెంట్రల్ లైటింగ్‌తో అభివృద్ధి చేయాలని కోరుతున్నారు. ఈ మేరకు రాత్రి వేళల్లో లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ప్రజల రాకపోకలకు రవాణా సౌలభ్యం కోసం మెరుగైన రహదారితో పాటు విద్యుత్ వెలుగులు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు. నేడు (సోమవారం) మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటిస్తుండగా పలు సమస్యలు పరిష్కరించాలని మండల వాసులు కోరుతున్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు


స్తంభాలు ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

చింతకాని: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మండల విద్యుత్ అధికారులు ఆదివారం 14 స్తంభాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ ఉమామహేశ్వరి మాట్లాడుతూ గ్రామంలో కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికి, విద్యుత్ స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, నాయకులు బండెల నాగార్జున్, వెంకటేశ్వర్లు, తోటకూరి హరీష్, తన్నీరు పుల్లయ్య, కృష్ణ, ముల్లంగి మురళి, యరమాల ప్రసాద్, షేక్ సైదా, కొత్తపల్లి రామకోటి, ఎరకల వెంకటేష్, కొత్తపల్లి నర్సయ్య, కొత్తపల్లి నగేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యంగా ఉండాలి..


ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

సత్తుపల్లి: మున్నూరుకాపు ఉద్యోగులంతా ఐక్యతతో ఆదర్శంగా ఉండాలని మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం కో ఆర్డినేటర్ కొత్తా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సత్తుపల్లి టాలెంట్ స్కూల్‌లో ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు కోటా ఇందిర, రామిశెట్టి శ్రీనివాసరావు, పసుపులేటి రజినిదేవి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు తోట కిరణ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.మురళీమోహన్, రమేష్, ప్రకాశరావు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, మల్లీశ్వరి, కరస్పాండెంట్‌లు పులి శ్రీనివాసరావు, పసుపులేటి నాగేశ్వరరావు, సౌజన్య, శారద పాల్గొన్నారు.

గుంతలు పూడ్చారు..



సాక్షి ఎఫెక్ట్..

సత్తుపల్లిటౌన్: ఎట్టకేలకు తమ్మిలేరు బ్రిడ్జిపై గుంతలను పూడ్చారు. ఆగస్టు 21న 'ప్రయాణం.. ప్రాణసంకటం..' శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి నేషనల్ హైవే అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో తమ్మిలేరు బ్రిడ్జిపై భారీ గుంతలకు ఆదివారం మరమ్మతులు చేపట్టారు.

జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..

- ఎమ్మెల్యే రాందాస్‌నాయక్


పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్

కారేపల్లి: మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో అక్టోబర్ 2 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించే శ్రీకోటమైసమ్మతల్లి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆలయ ప్రాంగణంలోని ఫంక్షన్‌హాల్‌లో దేవాదాయ ధర్మదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి కొండకింది వేణుగోపాలాచార్యులు అధ్యక్షతన మండలంలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా పురస్కరించుకుని దేవాదాయ ధర్మదాయ శాఖ, పర్సా ట్రస్టుల ఆధ్వర్యంలో జరిగే జాతరలో ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు, శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో ఇద్దరు సీఐలు, 10 మంది ఎస్సైలు, 100 మంది కానిస్టేబుల్‌లతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు తాగునీటి సౌకర్యానికి సింగరేణి మండల పరిషత్ ఆధ్వర్యంలో 6 వాటర్ ట్యాంకులు, ఎప్పటికప్పుడు జాతరలో పారిశుధ్య చర్యలు చేపట్టేందుకు ఇద్దరి గ్రామ కార్యదర్శుల పర్యవేక్షణలో 12 మంది జీపీ వర్కర్లు అందుబాటులో ఉంటారన్నారు. రవాణా సౌకర్యార్థం ఖమ్మం-ఇల్లెందు వయా కారేపల్లి, ఉసిరికాయలపల్లి మీదుగా 5 ఆర్టీసీ బస్సులు, ఇల్లెందు–కారేపల్లి, ఉసిరికాయలపల్లి–సీతారాంపురం, ఉసిరికాయలపల్లి–ఓసీ రోడ్డులకు ఇరువైపులా చెట్ల పొదలు తొలగించి, ఒన్‌వే తో ట్రాఫిక్‌ను నియంత్రించనున్నట్లు వివరించారు. అంతకుముందు శ్రీకోటమైసమ్మతల్లి జాతర వాల్‌పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఈఓ కొండకింది వేణుగోపాలాచార్యులు, సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బి.గోపి, ఎంపీఓ రవీంద్రప్రసాద్, ఆలయ సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, పర్సా సాయిలలిత్, అర్చకులు కొత్తలంక కైలాస శర్మ, నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, అడ్డగోడ ఐలయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, బాణోతు రామ్మూర్తి, ధరావత్ భద్రు నాయక్, మేదరి టోనీ, బాణోతు బన్సీలాల్, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధి పేరుతో రోడ్లు ధ్వంసం'


రోడ్లు పరిశీలిస్తున్న కమల్‌రాజ్, నాయకులు

మధిర: అభివృద్ధి పేరుతో మధిర పట్టణ రోడ్లను ధ్వంసం చేశారని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఆరోపించారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ పేరుతో తవ్వి పూడ్చని రోడ్లను ఆయన ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధి పేరుతో 5 నెలల క్రితం ధ్వంసం చేసిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వెళ్లాలంటే కనీసం అంబులెన్స్ కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు జారిపడి గాయపడుతున్నారని, కనీసం నడిచేందుకు కూడా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. నాయకులు శ్రీనివాసరావు, వైవి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, ధీరావత్ మాధవి, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, నాగబాబు, గుగులోత్ కృష్ణ నాయక్, నాగులవంచ రామారావు, షేక్ జాన్ సైదా పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కారేపల్లి: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సింగరేణి మండల నూతన కమిటి అధ్యక్షుడిగా బోగిళ్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కారేపల్లిలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా షేక్ ఖాజావలి, ప్రధాన కార్యదర్శిగా కేతమల్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులుగా కుమ్మరి నవకిషోర్, కె.పృథ్వీరాజ్, మజీద్ పాషా, షేక్ యాకూబ్ పాషా, గౌరవ సలహాదారులుగా బొందల వెంకటేశ్వర్లు, భూక్యా హుస్సేన్, పిట్టల నాగరాజు, షేక్ మీరాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని వ్యాపారులు యర్రా నరసింహారావు, శ్రీనివాసరావు, అద్దంకి వీరభద్రాచారి, అబ్దుల్ ముఖీం, బోళ్ల రామస్వామి, పోలోజు రామాచారి తదితరులు సన్మానించారు. సీఐటీయూ నరేందర్, ముక్కా సీతారాములు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేలోతు రవి పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల కమిటీ..


ఎన్నికైన నూతన కమిటీ

పెనుబల్లి: మండలంలోని లంకపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన రజక వృత్తిదారుల గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సురటి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా గోనెల రామారావు, కోశాధికారిగా గోనెల వేణు, సెక్రటరీగా మంచినీల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు, నాయకులు భోగి మోహన్‌రావు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

బోనకల్: మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం భట్టి సిఫారస్సుతో మంజూరైన రూ.2.53 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, నాయకులు తోటపల్లి స్వామి, సైదానాయక్, పోటు వెంకటేశ్వర్లు, బీపీ నాయక్, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, కృష్ణయ్య, మహేశ్వరరావు, జ్వాల, వేణు, బాలకృష్ణ, హైమావతి, జయకుమారి ఉన్నారు.

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన రూ.1.05 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. శేషగిరిరావు, గంధం వెంకటరత్నం, భూక్యా లక్ష్మీ పాల్గొన్నారు.

నిర్మాణం నిలిపివేయాలి


నిరసన తెలుపుతున్న స్థానికులు

వైరా: స్థానిక శాంతినగర్‌లోని 14వ వార్డులో అంబేడ్కర్ విగ్రహాన్ని అనుకుని నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని నిలిపివేయాలని స్థానికులు ఆదివారం విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మున్సిపాలిటీ అనుమతులు లేకుండా భారీస్థాయిలో భవనం నిర్మించడం సరైంది కాదన్నారు.

చెక్‌పోస్టుల ఏర్పాటు


మాట్లాడుతున్న ఎస్సై రమేష్

ఎర్రుపాలెం: ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు గానూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఏపీ-తెలంగాణా సరిహద్దు గ్రామాల్లో మండలంలో భీమవరం ఎస్సీ కాలనీ, రాజుపాలెం, కొత్తపాలెం, రేమిడిచర్ల క్రాస్ రోడ్డు వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఈమేరకు ఆదివారం పలు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహించారు. ఇందిరమ్మ కూపన్ల లబ్ధిదారులు సక్రమ పద్ధతిలో ఇసుక తెచ్చుకోవాలన్నారు.

బోనకల్: ఇసుక మాఫియాను నిరోధించేందుకు ఖమ్మం కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాలతో బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న మండలంలోని చొప్పకట్లపాలెం, మోటమర్రి, వత్సవాయి రోడ్డు మరియు గోవిందాపురం (ఏ) గ్రామాల్లో ఆదివారం చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఇసుక, మట్టి అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన నాలుగు చెక్‌పోస్టుల్లో సిబ్బంది మూడు షిఫ్టులలో 24 గంటలు విధులను నిర్వర్తిస్తారన్నారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి


కొణిజర్ల: కార్మికులను సత్కరిస్తున్న నాయకులు


తల్లాడ: మొక్క నాటుతున్న నాయకులు

తల్లాడ: మండలంలోని బిల్లుపాడులో కాలుష్య రహిత సమాజాన్ని అందించేందుకు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా రామాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్య రహిత సమాజానికి కృషి చేయాలన్నారు. చల్లా నరేష్, రమేష్ ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

కొణిజర్ల: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో తనికెళ్ల పల్లె దవాఖానాలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హాజరై పంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. అనంతరం వైద్యశాల ఆవరణ శుభ్రం చేశారు. తనికెళ్ల శివాలయంలో మొక్కలు నాటారు. పార్టీ మండలాధ్యక్షుడు కవిడ మురళీకృష్ణ, నాయకులు తుప్పతి మల్లిఖార్జున్, కవిడ రాంబాబు, సత్యనారాయణ, జనార్ధన్, రాజేష్, మనోజ్, హరిలాల్, భరత్, శంకర్, శ్రీధర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.